# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No:27-28-12,CPI(M) State Committee Office, Yamalavari Street, Governorpet, Vijayawada - 2.
Phone: 0866 – 2577202, Fax: 2577203, E-mail: cpimap@gmail.com Web: cpimap.org


Vijayawada
21.4.2021.

రాష్ట్రంలో మరోసారి కరోనా వ్యాధి విజృంభిస్తోంది. ఇప్పటికే ఉపాధి పోయి, ఆదాయాలు తగ్గి నానా యాతన పడుతున్న ప్రజానీకం మరోసారి తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రజల్ని సకాలంలో ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకొని కరోనా విస్తరించకుండా అరికట్టడంలోను, వ్యాధిగ్రస్తులకు వైద్యం అందించడంలోనూ విఫలమయ్యాయి. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. గత సంవత్సర అనుభవంతోనైనా ఈపాటికే మేలుకొని ఉండాల్సింది. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికపై ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించి తక్షణ ఉపశమన చర్యలు చేపట్టాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండు చేస్తున్నది. ఈరోజు వై. వెంకటేశ్వరావు అధ్యక్షతన ఆన్ లైనులో సమావేశమైన సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గం అన్ని పార్టీ శాఖలు అప్రమతంగా ఉంటూ స్థానికంగా ఎక్కడిక్కడ ప్రజలకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘువులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో అదికొద్ది సమయంలోనే రోజువారీ కేసులు పదుల సంఖ్య నుండి వేల సంఖ్యకు చేరింది. మరణాల సంఖ్య కూడా అసాధారణంగా పెరుగుతోంది. గతం కన్నా వ్యాధి తీవ్రత పెరిగింది. ఒకవైపు కుటుంబ పోషణకు పని చేసుకోవాలి. అనివార్యంగా బయటకు రావల్సిన పరిస్థితి. మరోవైపు జబ్బు వస్తే ఆదుకునే స్థితి కనపడకపోవడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ స్థితిలో జబ్బు లక్షణాలు కనపడ్డ వెంటనే ఫోను చేస్తే మూడు గంటల్లో సహాయం అందిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆచరణలో ఆ వేగం కనిపించడం లేదు. టెస్టులు చేసిన తర్వాత ఎన్ని రోజులకు ఫలితాలు వస్తాయో తెలియక రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంది. టెస్ట్ చేసిన వెంటనే 24 గంటల్లోగా ఫలితాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ ఆసుపత్రులలో బెడ్ల కొరత తీవ్రంగా ఉంది. గంటల తరబడి ఆస్పత్రి ఆవరణాల్లోనే ఎదురుచూడాల్సి వస్తోంది. ఈ స్థితిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను అత్యవసరంగా కరోనా వైద్యశాలలుగా మార్చి ప్రజల అవసరం మేరకు బెడ్లు సమకూర్చాలి. అసుపత్రులలో తగినంత మెడికల్, పారామెడికల్ సిబ్బంది లేరు. వెంటనే సిబ్బంది సంఖ్యను పెంచాలి.

ఆక్సిజన్ కొరత వెంటాడుతోంది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తయారు చేయడానికి ముందుకొచ్చింది. వారి సేవలను ఉపయోగించుకొని వెంటనే రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులకు తగినంత నిల్వలుండే విధంగా ఆక్సిజన్ సరఫరా చేయాలి.

మందుల ధరలు కూడా పెరిగాయి. అవి కూడా దొరకడం లేదు. ముఖ్యంగా రెందేసివిర్ లాంటి ఇంజక్షన్లు బ్లాక్ మార్కెట్ లోకి పోతున్నాయి. ఒకటి ఒకటిన్నర రెట్లు అదనంగా చెల్లించి కొనాల్సి వస్తోంది. సాధారణ ప్రజలకు ఇది సాధ్యమయ్యే విషయం కాదు. కాబట్టి తక్షణం అవసరమైన అన్ని రకాల మందులను ప్రభుత్వమే బాధితులకు ఉచితంగా అందించాలి. అక్షిజన్ .,మందులు కృత్రిమ కొరతను సృష్టించి ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిపైప్రభుత్వం కఠిన  చర్యలు తీసుకోవాలి. ఆరోగ్యశ్రీ పథకంలో కరోనా వ్యాధిని కూడా చేర్చాలి.

కరోనాను అరికట్టడానికి ప్రజల ఆవాసాలన్నింటిలోనూ శానిటైజేషన్ చర్యలు చేపట్టాలి. ఇంతవరకు ఏ పట్టణంలోనూ కనీసం బ్లీచింగు కూడా చల్లడం లేదు. వలంటీర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఆయా ప్రాంతాల్లో నిరంతరం ప్రజల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి.

తక్షణం ప్రజల్ని ఆదుకోడానికి రానున్న మూడు మాసాలకు నిత్యజీవితావసర సరుకులు ఉచితంగా సరఫరా చేయాలి. ప్రతి కుటుంబానికి నెలకు రు. 7500లు సహాయం చేయాలి. ఉపాధి కూలీలకు పనితో నిమిత్తం లేకుండా పరిహారం చెల్లించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు షిఫ్టుల వారీ ఇంటి నుండి పని చేయడానికి అనుమతించాలి. విద్యాలయాలన్నింటికీ సెలవులు ప్రకటించాలి. పది, ఇంటర్ తో సహా అన్ని రకాల పరీక్షలను వెంటనే వాయిదా వేయాలి. పరిస్థితి అదుపులోకి వచ్చాక పరీక్షల నిర్వహణపై ఒక నిర్ణయానికి రావాలి. ఈ చర్యల వల్ల ప్రజల మధ్య ఒత్తిడి తగ్గి కరోనాను త్వరగా అదుపు చేయడానికి తోడ్పడుతుంది.

ఈతక్షణ చర్యల కోసం అవసరమైన నిధులను అత్యవసర ప్రాతిపదికపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతున్నాం.

పి. మధు

రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ(యం) ఆంధ్రప్రదేశ్

విజయవాడ